Mulugu.com

# 2011 - రాశిఫలాలు

## కన్య

**జనవరి** ఈ మాసం ప్రజా సంబంధాలను వృద్ధి చేసుకోగలుగుతారు. లలిత కళల పట్ల అభిరుచిని కనబరుస్తారు. చిన్నతరహా పరిశ్రమల వారికి చిరు వ్యాపారస్తులకు సాఫ్ట్‌వేర్ రంగంలోని వారికి అనుకూలంగా ఉంటుంది. అనుకున్న విధంగా నిర్ణయాలను అమలు చేయగలుగుతారు. గ్రహణ జాగ్రత్తలు పాటించండి. ఎదుటివారు చెప్పేది ఆసాంతం వినడం, విసుగు, కోపాలకు దూరంగా ఉండటం వలన లాభపడగలుగుతారు. అవసరాలకు తగినంత ధనాన్ని సమకూర్చుకోగలుగుతారు. నిత్యం ఆరావళి కుంకుమతో మహాలక్ష్మీదేవిని పూజించడం చెప్పదగిన సూచన.

**ఫిబ్రవరి** ఈ మాసం నూతన పరిచయాలు పెరుగుతాయి. పెట్టుబడులకు లాభాలు పొందుతారు. అప్రయత్న కార్యసిద్ధి. మీ ప్రతిభకు గుర్తింపు లభిస్తుంది. దూరపు బంధువులను కలుసుకుని ముఖ్యవిషయాలు చర్చిస్తారు. ఇంటర్వ్యూలకు హాజరువుతారు. భాగస్వామ్య వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. ఉద్యోగులకు హోదాలు దక్కుతాయి. రాజకీయ కళారంగాల వారికి యోగదాయకంగా ఉంటుంది. క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు. కుటుంబ సభ్యులతో కలిసి విందు, వినోదాలలో పాల్గొంటారు. ఆరోగ్యం మెరుగ్గా ఉంటుంది. వాహనాల విషయంలో నిర్లక్ష్యం తగదు.

**మార్చి** ఈ మాసం ఆర్థిక లావాదేవీలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. సభలు, సమావేశాలలో చురుకుగా పాల్గొంటారు. పాత బాకీలు వసూలవుతాయి. మిత్రబృందంలోని ఒకరు మీతో శతృత్వం పెంచుకునే సూచనలున్నాయి. జీవితభాగస్వామి సలహాలను పాటిస్తారు. రెండు, మూడు విధాలుగా ఆశించిన కార్యక్రమాలను పురోభివృద్ధిలో నడిపించడానికి కావలసిన సహాయ సహకారాలు లభిస్తాయి. సంఘంలో గౌరవానికి లోటు ఉండదు. దీర్ఘకాలిక సమస్యల నుండి బయటపడతారు. భాగస్వామ్య వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి. ఉద్యోగాలలో ఎదురైన చికాకులు తొలగుతాయి.

**ఏప్రిల్** ఈ మాసంలో తేలికగాసాగుతాయనుకున్న కార్యక్రమాలు తప్ప క్లిష్టమైన, నూతనమైన విషయ వ్యవహారాలను పరిగణలోనికి తీసుకోకండి. వృత్తి, ఉద్యోగాల పరంగా చిట్టిపొట్టి చికాకులు తప్పక పోవచ్చు. ఋణాలు లభిస్తాయి. సహోదర వర్గంతో స్వల్పమైన విభేదాలు చోటు చేసుకుంటాయి. ముఖ్యమని మీరు భావించిన అంశాలు సానుకూల బాటలో ఉండటం మీకు సంతృప్తిని కలిగిస్తుంది. రాజకీయాలకు, వివాదాలకు అయినంత దూరంగా ఉంటారు. ప్రశాంతత కోసం ధ్యాత్మికతపైన దృష్టిని సారిస్తారు.

MULUGU.COM

Copyright © 2011 mulugu.com All Rights Reserved

**మే** పనులు సకాలలో పూర్తి చేస్తారు. ఆర్థిక విషయాలలో ఒడిదుడుకులు తొలగుతాయి. ఋణాలు తీరతాయి. గృహ నిర్మాణ ఆలోచనలు సాగిస్తారు. సంఘంలో గౌరవం పొందుతారు. ఆస్తి వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదుర్చుకుంటారు. శ్రమకు తగిన ఫలితం దక్కుతుంది. ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు లాభిస్తాయి. స్పెక్యులేషన్‌కు దూరంగా ఉండటం మంచిది. భూముల క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు. సంభాషణలు, చర్చలు పురోగమనంలో ఉంటాయి. పెద్దల నుండి సలహాలను ఎక్కువగా తీసుకుంటారు.

**జూన్** మాటల చాతుర్యంతో అందరిని ఆకట్టుకుంటారు. సకుటుంబంగా వివాహాది శుభకార్యాలలో పాల్గొంటారు. కీళ్ళ నొప్పులు బాధిస్తాయి. సందర్భోచితమైన నిర్ణయాలు లబ్దిని చేకూరుస్తాయి. సాంకేతిక రంగంలోని వారికి అనుకూలంగా ఉంటుంది. మధ్యవర్తులను ఆశ్రయించి దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించుకోవడానికి గాను చేసే ప్రయత్నాలు నామమాత్రంగా ఫలిస్తాయి. తొందరపాటు, అహంభావ ధోరణి ఈ రెండింటినీ విడనాడగలిగితే ఈ వారం మీరు మరింతగా లబ్దిని పొందుతారు. నిత్యం అష్టమూలికా తైలంలో లక్ష్మీతామర వత్తులనుంచి దీపారాధన చేయడం చెప్పదగినది.

**జూలై** సోదరి వర్గానికి సహాయం అందిస్తారు. పలుకుబడి కలిగిన వ్యక్తులను కలుస్తారు. ప్రయాణాలు లాభిస్తాయి. విద్యపైన అధికశ్రద్ధను చూపగలుగుతారు. ఆర్థిక పరిపుష్టిని సాధించడానికి తగు మార్గాలను అన్వేషిస్తారు. వృత్తి, వ్యాపారాలలో స్వల్ప లాభాలు పొందుతారు. రాజకీయ, పారిశ్రామిక రంగాలలోని వారికి అనుకూలంగా వుంటుంది. అరుదైన ఆహ్వానాలు అందుతాయి. ఇష్టారాజ్యం భరతుని పట్టం అన్న విధంగా వ్యవహరిస్తున్న అత్మీయ వర్గాన్ని సవ్యమైన దారిలో నడిపించవలసిన పరిస్థితి గోచరిస్తోంది. గతంలో తిరస్కరించిన కొన్ని అంశాలను తిరిగి పరిగణలోనికి తీసుకుంటారు.

**ఆగస్టు** దీర్ఘ కాలిక సమస్యలు తీరి ఊరట చెందుతారు. సంఘంలో కీర్తి ప్రతిష్టలు పెరుగుతాయి. వ్యాపారానికి సంబంధించి నూతన ఒప్పందాలు కుదుర్చుకుంటారు. క్రొత్త విషయాలు తెలుసుకోవడం పట్ల ఆసక్తి చూపుతారు. బంధు,మిత్రుల నుండి శుభవార్తలను అందుకుంటారు. శుభకార్యాలలో పాల్గొం టారు. విదేశీ, విద్యా, ఉద్యోగ యత్నాలు కలిసి వస్తాయి. దైవ భక్తి అధికమవుతుంది. దానధర్మాలు చేస్తారు. పొదుపు పథకాలు అమలుకు నోచుకోవు. ప్రకటనలు లాభిస్తాయి. సంగీతపరమైన పరికరాలను కొనుగోలు చేసే సూచనలున్నాయి.

**సెప్టెంబరు** దైనందిన జీవితంలో మార్పులను చేస్తారు. కృషి, పట్టుదల అధికమవుతాయి. నివురుగప్పిన నిప్పులా ఉన్న సమస్యలు ఒక్కొక్కటిగా ముందుకు వస్తాయి. ధైర్యంగా ఎదుర్కోగలుగుతారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు తమ గొప్పలు చెప్పుకుంటూ విసిగించేవారు మీకు తారసపడతారు. మీ లాభాలలో వాటాలు పొందడానికి కొందరు స్వార్థపరులు మీకు సన్నిహితమయ్యేప్రయత్నాలు చేస్తారు. ఆదాయ వ్యయాలు సరిసమానంగా ఉంటాయి. బాధ్యతల బరువు పెరుగుతున్నట్లుగా అనిపిస్తుంది. రహస్య ఋణాలు చేసే సూచనలున్నాయి. నిత్యం హనుమాన్ చాలీసా పఠించడం చెప్పదగినది.

**అక్టోబరు** ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా వుంటుంది. కుటుంబంలో శుభకార్యాలు జరిగే సూచనలు ఉన్నాయి. జీవిత భాగస్వామితో ఏర్పడిన విభేదాలు పరిష్కారమై ఊరట చెందుతారు. ఎదుటి వారి విషయంలో మాత్రం జోక్యం వద్దు. వివాదాలకు, కోపతాపాలకు దూరంగా వుండండి. కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు. వృత్తి, వ్యాపారాలలో లాభాలు పొందుతారు. ఆకస్మిక ప్రయాణాలలో నూతన మిత్రులతో పరిచయాలు ఏర్పడతాయి. విద్యాభివృద్ధిని మరింతగా సాధించడానికి ఈ రాశి విద్యార్థినీ విద్యార్థులు నిత్యం సరస్వతీ తిలకం ధరించడం చెప్పదగినది.

**నవంబరు** ఋణాలు ఇవ్వడం, ఋణాలు తీసుకోవడం రెండూ కలిసి రాలవు. ఆరోగ్యపరంగా స్వల్పమైన చికాకులు అంతోఇంతో ఇబ్బంది పెడతాయి. బ్యాంక్‌లోన్లు మంజూరవుతాయి. మితంగా మాట్లాడటం మంచిది. దేశభక్తి రాజకీయాలు వంటి అంశాలపైన దృష్టి మారుతుంది. మిత్రవర్గంలోనికి కొత్త వారికి చోటు కల్పిస్తారు. స్పెక్యులేషన్‌కు దూరంగా ఉండటం చెప్పదగినది. ముక్కుసూటి వ్యవహారాల వలన లాభం కన్నా నష్టమే అధికంగా ఉంటుంది. వ్యాపారస్తులకు లాభాలు రొటేషన్ల రూపంలో ఉంటాయి. దృష్టిదోషం అధికంగా ఉంటుంది. నిత్యం నాగసింధూరం ధరించడం చెప్పదగినది.

**డిసెంబరు** జీవితభాగస్వామితో భేదాభిప్రాయాలు చోటు చేసుకునే సూచనలున్నాయి. ఆదాయాన్ని మించిన ఖర్చులను గ్రహస్థితి సూచిస్తోంది. సినీ కళా పరిశ్రమలలోని మెలకువగా వ్యవహరించడం మంచిది. రోజూ వారి సంతకాలు చేసేటప్పుడు, ముఖ్యమైన అగ్రిమెంట్లు కుదుర్చుకునేటప్పుడు ఒకటికి రెండుమార్లు పరిశీలించుకోండి. కొత్తదనాన్ని కోరుకుంటారు. హాయిగా కాలం గడపడానికి మార్గాలను అన్వేషిస్తారు. అందుకుపరిస్థితులు సహకరించవు. ఉన్నతాధికారులతో మాట్లాడేప్పుడు సంయమనం పాటించడం మంచిది. గ్రహణ జాగ్రత్తలు పాటించండి.

Copyright © 2011 mulugu.com All Rights Reserved